ప్రజాశక్తి

Vol. 2, no. 62

(Mar. 7, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 62

(Mar. 7, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 7—3—47 శుక్రవారం [సంచిక 32

మద్రాసు మంత్రివర్గ సంక్షోభం

కాంగ్రెస్ వర్కింగుకమిటీ సమాలోచన

న్యూఢిల్లీ మార్చి

కాంగ్రెస్ వర్కింగుకమిటీ ఈరోజు ఉదయం సమావేశమయింది. మూడుగంటలసేపు మదరాసు మంత్రివర్గ సంక్షోభం గూర్చి, వంగాల పరిస్థితిని గూర్చి చర్చించారు. తిరిగి సాయంత్రం చర్చ సాగిస్తారు.

ఆచార్య కృపలానీ మార్చి 10 వ తేదీ ఉదయం మదరాసుకు విమానంలో బయలుదేరుతారు.

బ్రిటిష్ ప్రణాళికను ఒప్పుకోండి

లేదా దేశ విభజన తప్పదు

కాంగ్రెసుకు బెదిరింపు, లీగుకు ప్రోద్బలం

భారత పక్షాల రాజీయే మార్గమని పాతపాట

* * *

కామన్సులో భారత సమస్యపై క్రిప్సు

లండన్, మార్చి 5

భారత సమస్యపై కామన్సులో ఈ రోజు చర్చ ప్రారంభమయింది. సర్ స్టాఫోర్డు క్రిప్సు ఈ క్రింది తీర్మానాన్ని ప్రవేశపెట్టారు: "బ్రిటిష్ ప్రధాని ఫిబ్రవరి 20 వ తేదీ భారత సమస్యపై చేసిన ప్రకటనను ఈ సభవారు గమనిస్తున్నారు. ఆ ప్రకటనలో వెల్లడించిన విధానాన్ని ఆమోదిస్తున్నారు."

తీర్మానాన్ని ప్రవేశపెడుతూ సర్ క్రిప్సు ఇలా ఉపన్యసించారు:

"ఇటీవల బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన మన దేశానికి, ఇండియాకే కాక ప్రపంచ శాంతికే ముఖ్యమైనది. గత చరిత్రలోని వివిధ దశలను వివరంగా చెప్పవలసిన పనిలేదు." గత యుద్ధకాలంలో భారతీయులలో స్వతంత్ర వాంఛ, జాతీయత తీవ్రతరమయిందన్నారు. 1940—42 బ్రిటిష్ ప్రతిపాదనలనుగూర్చి చెబుతూ ఇలా అన్నారు:

రాజీ పడకపోతే విభజన తప్పదు

"యుద్ధ మవుతూనే ప్రధాన పార్టీలకు సమాధాన మేర్పడితే రాజ్యాంగ సభను ఏర్పరచాలన్నదే 1942 నాటి ప్రతిపాదనల సారాంశం. మన మెన్నిరోజూ ఉండవలెనన్నది భారతీయుల సమాధానంమీదనే ఆధారపడి ఉంటుంది. ఈ ప్రతిపాదనల్లోనే ఇంకొకటి ఇమిడివున్నది. రెండు మతాలవారు ఒక సమాధానానికి రాకపోతే వారిద్దరికి భారతదేశాన్ని పంచడం అవసరమవుతుంది.

"ఇలాగా రెండు మతాలవారు రాజీ పడకపోతే భారతదేశ విభజనకు అవకాశముందని అప్పుడే బ్రిటన్ బహిరంగంగా ప్రకటించింది. బ్రిటన్‌తో సంధి, మైనారిటీలకు రక్షణ కూడ అధికారం అప్పగించడకు షరతులుగా విధించబడినవి" అని తర్వాత 1942 ప్రతిపాదనలలోని భాగాలను చదివి వినిపించి క్రిప్సు ఇలా కొనసాగించారు:

సివిల్ ఉద్యోగులతో పాలన అసాధ్యమయింది

"అందుపై మైనారిటీల అభివృద్ధికి అటంకం కాకూడదని అధికసంఖ్యాక పక్షం బ్రిటన్‌ను నిందించింది. అశాంతి ఏర్పడి శాసనధిక్కారం, దాన్నణచడానికి తీవ్ర చర్యలు తీసుకోవడం 1942 ఆగస్టులో జరిగింది. అప్పటి పరిస్థితిలో యూరపియన్లను సివిల్ ఉద్యోగులుగా కొత్తగా నియమించడం అసాధ్యమయింది. బ్రిటిష్ అధికార నిర్వహణకు ఆధారమైన సివిల్ ఉద్యోగుల నియామకం ఆగడంతో, పాలనవ్యవస్థ దుర్బలపడింది.

"ఈ ఉద్యోగులు చాల రాజభక్తి పూరితులుగా పనిచేశారు. కాని భారత పక్షాల బాధ్యులు తగాదా పడగానే పరిస్థితి అటూ ఇటూ కాకుండాపోయింది."

తర్వాత ఎన్నికలు, రాష్ట్ర మంత్రివర్గాల స్థాపన, మైనారిటీ మెజారిటీ అభివృద్ధిని అరికట్టగూడదన్న అట్లీ ప్రకటన వివరించి క్రిప్సు, బ్రిటిష్ మంత్రుల రాయబారవర్గం భారతదేశానికివెళ్ళి సంప్రతింపులు జరపడం, కేంద్రప్రభుత్వ స్థాపన వివరించి తిరిగి ఇలా అన్నారు:

"ఆ సంప్రతింపులలో సివిల్ ఉద్యోగుల సంగతికూడ మాట్లాడాము. ఇక కొత్త నియామకాలు వదులుకున్నాము. కాని, అదే సమయంలో బ్రిటిష్ సైనికులను త్వర త్వరగా యిళ్ళకు పంపివేస్తున్నాము తూర్పు దేశాలలో. ఇండియాలో వుంచగల బ్రిటిష్ సైనికులు తగ్గిపోయారు.

తర్వాత డిసెంబరు 6 బ్రిటిష్ ప్రకటన (దీ.సంతపు గ్రూపింగుల తప్పవన్నది) లీగు రాజ్యాంగసభ బహిష్కారం చెప్పి ఇలా అన్నారు:

"జనవరి ఆఖరున లీగు రాజ్యాంగసభలో చేరదంలేదని స్పష్టపరిచింది. తాత్కాలిక ప్రభుత్వంలోని ఇతర సభ్యులు లీగు సభ్యుల రాజీనామా ఇవ్వాలన్నారు. ఎవరిది తప్పో ఎవరిది ఒప్పో కాని, ఈ విషయంలో బ్రిటన్ ఒక నిర్ణయంచేసి రాజీ ఆశ చెడగొట్ట దలచలేదు.

బ్రిటన్‌కున్న మార్గాలు రెండే

"మనకు మిగిలిన మార్గాలు రెండు. ఒకటి—సివిల్ సర్వీస్ ఉద్యోగులను పెంచి, బ్రిటిష్ సైనికులను మరికొంతమందిని ఇండియాకుపంపి మన అధికారం నిలుపుకోవాలి, అంటే ఇంకో 15, 20 ఏళ్ళుండాలన్నమాట. రెండు— భారతీయులు సమాధానపడాలని ఒక వ్యవధినిచ్చి, అలోగామాత్రమే మనం బాధ్యత వహించడం. మనకు అధికారంలేని బాధ్యతను సాగించడం తరంకాదనేది స్పష్టం.

"మొదటిమార్గం రాజకీయంగా ఆచరణ సాధ్యంకాదు. జాతీయంగా చూచినా, అంత ర్జాతీయంగా చూచినా అది సాధ్యంకానిపని. పైగా భారతదేశంలోని అన్నిపార్టీలకూ తీవ్ర విద్వేషం కలుగుతుంది.

"ఒకవేళ మనం ఇంక కొంత బ్రిటిష్ సేనను ఇండియాకుపంపి భారత ప్రజల వ్యతిరేకతను అణచాలనుకున్నా, మనకున్న మనుష్య బలం తక్కువ కాబట్టి ఇంగ్లీషు ప్రజ లందుకు అంగీకరించరు, అలాచేస్తే భారతదేశంలోని మతాలన్నీ కక్షైక్యరజేసేవి.

అప్పుడు కేవలం ఏ బాధ్యతాయుత ప్రభుత్వమూ లేకుండా గవర్నర్లు, వైస్రాయి—వీరిద్వారా రాజ్యం చేయాలన్నమాట. కాబట్టి మొదటిమార్గంవదిలేశాం.

బెదిరింపుతో బ్రిటిష్ ప్రణాళిక రుద్దుతోంది

"కాబట్టి మేమొక తేదీ నిర్ణయించి, అలోగా వివిధమతాలు రాజీ పడమని చెప్పదలచుకున్నాము. గడువులోగా భారత పక్షాలవారు యావద్భారత దేశానికి సంయుక్త ప్రభుత్వం ఏర్పరచడానికి సమాధానపడాలి. లేకపోతే దేశాన్ని ముక్కలు ముక్కలుగా దుర్బల ఖండాలుగా చేయడం తప్పదు. ఇలా చెప్పడంవల్ల భారత దేశ పక్షాలవారు తమ విభేదాలు మాని రాజీపడే వీలున్నది.

తమకిష్టంవచ్చినవారికి అధికారం అప్పగిస్తారట

"ఎవరికి అధికారం అప్పగిస్తారు అని చాలామంది ప్రశ్నిస్తున్నారు. మేము బ్రిటిష్ ప్రణాళిక (మే 16) ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏర్పరచేందుకు ప్రయత్నిస్తాము. అది సాధ్యం కాకపోతే, అప్పుడు అర్హమనుకున్న ప్రభుత్వానికో, ప్రభుత్వాలకో అధికారం అప్పగించాలి. 1942 ప్రతిపాదనల్లో చెప్పినట్టుగా రాష్ట్రప్రభుత్వాలకే అధికారం అప్పగించవచ్చు, లేదా కొన్ని ప్రాంతాల సమిష్టి

(మిగతా 4 వ పేజీలో)

ప్రజారక్షణ చట్టం

యథాతథమైన సవరణలతో నెగ్గింది

మద్రాసు అసెంబ్లీ చర్చలు

మద్రాసు, మార్చి 4

నేటిసాయంకాలం మదరాసు అసెంబ్లీలో ప్రజారక్షణ బిల్లును ప్రధాని రెండోమారు చర్చకు పెట్టారు. నిబంధన తర్వాత నిబంధన చదివి సవరణలు ప్రతిపాదించబడ్డాయి.

బిల్లు జీవితం 3 నెలలు మాత్రమే వుండాలి

ఈ బిల్లుయొక్క కాలపరిమితి ఏడాది వుండరాదని, 3 నెలలు మాత్రం చాలునని, మరల దాని గడువు పెంచాలంటే అసెంబ్లీ అనుమతి పొందాలని కామ్రేడ్ పిల్లలమర్రి బిల్లుయొక్క 1 వ నిబంధనకు సవరణ తెచ్చారు

"ఈ బిల్లువలన కలిగే అ[illegible] 3 నెలల కాలనిర్ణయం కొంతవర[illegible]తుంది. ఈ మూడునెలలలో [illegible] మారవచ్చును. పరిస్థితులు [illegible] ప్రభుత్వం బిల్లును ఇంకా [illegible] తంటే అసెంబ్లీసభ్యుల అభి[illegible] తెలుసుకోవాలనడం ఉచితం ప్రమ[illegible] కారంలో వున్నవారికికూడా ఈ బి[illegible] షము కలిగించడంలేదని ప్రధాని[illegible] అటువంటి బిల్లుయొక్క జీవిత [illegible] తగ్గించి దానివలన కలిగే నష్టాన్ని [illegible] మైనంతవరకు తగ్గించడం నా సవరణల [illegible] ప్రాయం" — అని కామ్రేడ్ పిల్లలమర్రి [illegible] రణను ప్రతిపాదిస్తూ చెప్పారు.

మహమ్మద్ ఇబ్రహీం దానిని [illegible] దారు.

బిల్లు కాలవ్యవధిని అంత తగ్గించడం వలన బిల్లు పెట్టడంలోని ఉద్దేశమే [illegible] దని ప్రధాని సవరణను వ్యతిరేకించారు.

సవరణ వీగిపోయింది.

డిటెన్షన్ న్యాయవిరుద్ధం

బిల్లులోని 2 వ క్లాజుద్వారా ప్రభుత్వం ఏవ్యక్తియేనా ప్రజాక్షేమానికి భంగకరంగా ప్రవర్తించాడని గాని, ప్రవర్తిస్తాడని గాని తలిస్తే ఆ వ్యక్తిని డిటైన్ చేయవచ్చు. "హేయమైన ఈబిల్లులో నిబంధనలలో వున్న ఈ నిబంధన హేయాతిహేయం" అని కామ్రేడ్ పిల్లలమర్రి అంటిస్తూ ఆ నిబంధన పూర్తిగా తొలగించబడాలని సవరణ ప్రతిపాదించారు.

కామ్రేడ్ పిల్లలమర్రి సవరణపై [illegible] ఖాన్ పాయింట్ ఆఫ్ ఆర్డరు తెచ్చారు. బిల్లులోని 2 వ నిబంధనను తొలగిస్తే బిల్లే వ్యర్థమయిపోతుంది. కనుక ఈ సవరణనే ప్రతిపాదించరాదని ఆయన అభ్యంతరం.

సభ్యుని అభిప్రాయం తెలుసుకోవడం అవసరమని స్పీకరు సవరణ [illegible] అంగీకరించారు.

తర్వాత కామ్రేడ్ పిల్లలమర్రి ఇలా మాట్లాడారు:

"విచారణలేకుండా నిర్బంధించడం, వ్యక్తులపైన నిర్బంధాలు ప్రయోగించడం దీనిపైన చేసిన వారిమీదకూడ శిక్షలు వేయడము మొదలగు అన్యాయాలన్నీ ఈ నిబంధన చట్టబద్ధం చేస్తుంది. ప్రభుత్వం తొలగించాలనుకుంటున్న వేరవ్వ జాతుల చట్టంలోని అసహ్యకరమైన నిబంధనలన్నీ మరల ఈ నిబంధనద్వారా అమలులోకి తేబడుతున్నాయి."

సవరణను బలపరచేవారు కూడా లేకపోవడంచేత త్రోసివేయబడింది.

ఏ వ్యక్తినైనా డిటెయిన్ చేయదలచుకునేముందు పంచాయితీసంఘంయొక్క సిఫార్సు వుండాలని కామ్రేడ్ పిల్లలమర్రి ఈ నిబంధనకు మరొక సవరణ తెచ్చారు.

దీనినిగూడ బలపరచేవారు లేకపోవుటచేత త్రోసివేయబడింది

కారణాలయినా చెప్పాలి

అసలు విషయాలు బయట పెట్టకుండా డిటెన్యూకి చెప్పదగిన సమాచార కారణాలనే ప్రభుత్వం చెబుతుందని 3 వ నిబంధనలో వుంది. అలాగగాక అన్ని విషయాలతో, అన్ని కారణాలతో డిటైనుచేయబడినవారికి చార్జిషీటు అందచెయ్యాలని మహమ్మద్ అలీబేగ్ సవరణ తెచ్చారు. మహమ్మద్ ఇస్మాయిల్ దానిని బలపరచారు.

(మిగతా 4 వ పేజీలో)

పంజాబులో 93 వ సెక్షన్

మతకలహాలు వ్యాపిస్తున్నాయి

లాహోర్, మార్చి 5

1935 ఆక్టు 93 వ చట్టప్రకారం పంజాబు రాష్ట్రంలో అధికారాన్ని తనచేతిలోకి తీసుకొంటూ పంజాబు గవర్నరు ప్రకటనచేశారు.

గవర్నరు పిలుపుపై రాష్ట్ర లీగ్ నాయకుడు మామ్‌దాత్‌ఖాన్ నేడాయనను కలుసుకొని మాట్లాడారు.

సిక్కు పోరాట సంఘ నిర్మాణం

లీగ్‌కు సంబంధించని నాయకులంతా డాక్టరు గోపీచంద్ భార్గవ (కాంగ్రెస్) గారి యింట్లో సమావేశం అయి పాకిస్థాన్ వ్యతిరేక పోరాటాన్ని సాగించడానికై ఒకపోరాట సంఘాన్ని నియమించారు.

ఈ సంఘానికి మాష్టరు తారాసింగు నియంతగా నియమించబడ్డారు. గోపీచంద భార్గవ, లాలా భీమసేన్ సాచార్, సర్దార్ స్వరణ్‌సింగ్, చౌదరి లాహిరీసింగ్‌లు దానిలో సభ్యులు.

మార్చి 11 న పాకిస్థాన్ వ్యతిరేకదినం జరపండి

అకాలీ నాయకుడు మాష్టర్ తారాసింగ్ ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"ముస్లింలీగ్‌యొక్క పద్ధతులకు, ముస్లిం లీగ్ పెత్తందారీ తనానికి వ్యతిరేకిస్తూ, పాకిస్థాన్ అంటే ఇష్టంలేని వారందరూ మార్చి 11 న పాకిస్థాన్ వ్యతిరేకదినం జరపాలి. ఆ రోజున హర్తాళ్‌చేసి బహిరంగసభ జరపాలి. ప్రతివారిని ఆ ఉత్సవాలలో పాల్గొనేటట్లు ప్రోత్సహించండి."

శాంతి కాపాడడానికి ముందుకురండి

హిందూ - శిక్కునాయకులకు మామ్‌దాత్ విజ్ఞప్తి

పంజాబురాష్ట్ర లీగ్ అధ్యక్షుడు మామ్‌దోత్ నవాబు ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"మతావేశాలవలన ప్రజలు విపరీతమైన ఇబ్బందులు పడటం తప్ప ప్రయోజనంలేదు. ఆ ప్రజలు యోగక్షేమాల్ని గుర్తించి నాయకులకు గల బాధ్యతలను వారు మరవరాదు. కావున శాంతి నెలకొల్పడానికై శాంతిరక్షణ దళాలను నెలకొల్పడానికి ముందుకువచ్చి తోడ్పడాలని హిందూ - శిక్కు నాయకులను కోరుతున్నాను."

లాహోర్ మేయర్ ప్రకటన

లాహోర్ మేయరు మియా అమీరుద్దీన్ ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"కాంగ్రెసు అకాలీ నాయకులు మొదనుండీ తమ పార్టీలవారిని రెచ్చగొడుతూనే వున్నారు. బలాత్కారం, దౌర్జన్యం రాజకీయ సమస్యలను తేల్చవు.

"రాష్ట్రంయొక్క క్షేమాన్ని ఆలోచించి అన్ని మతాలవారూ ఓర్పుతో వ్యవహరించవలసిందని ప్రార్థిస్తున్నా."

లాహోరులో కర్ఫ్యూ

సైన్యాల నియామకం

లాహోర్‌లో 4 వ వ తేదీన హిందూ - శిక్కుల వ్యతిరేకత కేవలం పోలీసు దుర్గ యాలమీదనే కేంద్రీకరించివున్నా (ఏజంట్ ప్రొవొకేటర్ల ప్రయత్నాల ఫలితంగా హిందూ-ముస్లిం కల్లోలంలోకి పరిణామం పొందింది. కలహాలు నగరం నాలుగు మూలలకు వ్యాపించింది. 4 వ తేదీ రాత్రి పుట్టుకు కర్ఫ్యూ ప్రకటించింది.

6 వ తేదీ వుదయంనుండి మరల కొట్లాటలు చెలరేగినాయి. పనివారు రాకపోవడం చేత పత్రికా ప్రకటన నిలిచిపోయింది. తపాలు ఇళ్ళకు అందడంలేదు. హోటళ్ళు, పంజాబు యూనివర్సిటీ కాలేజీలకు మినహా ట్రంకు టెలిఫోన్ సంబంధాలు నిలిపివేయబడినాయి. 22 ప్యాసింజరు ట్రెయిన్ సర్వీసులు నిలిచిపోయినాయి.

అనేకచోట్ల రెండు మతాలవారు గంటలతరబడి ఒకరినొకరు డీకొని పోరాడిన ఘట్టాలున్నాయి. అనేకచోట్ల పోలీసులు కాల్చారు. సరియైన మరణసంఖ్యలు తెలియడం లేదు. లయల్పూరులో హిందూ - శిక్కులు హర్తాళ్ చేశారు. ముల్తానులో కొట్లాటలు రేగినాయి.

ప్రజాశక్తి
1947 మార్చి 7 : శుక్రవారం

సంస్థాన ప్రజలకు అన్యాయం

రాజ్యాంగ నిర్మాణసభ ఏర్పరచిన రాయబార సంఘానికి, నరేంద్రమండలి నియమించిన రాయబారసంఘానికి మధ్య ఒడంబడిక కుదిరిందని వార్తలు తెలుపుతున్నాయి. రాజ్యాంగసభకు సంస్థానాల తరపు ప్రతినిధులు ఎవరు పంపాలా అనే విషయంలో రాజీపడ్డారు.

"సంస్థానాల తరపున ఎన్నికకాగల ప్రతినిధుల సంఖ్యలో కనీసం సగంమంది యైనా ఎన్నుకోబడాలి. అయా సంస్థానాల లోని శాసనసభలకు ఎన్నుకోబడిన సభ్యుల ద్వారాగాని, శాసనసభలులేని సంస్థానాలలో అట్టి అధికారంగల సంస్థలలోని ప్రజా ప్రతినిధుల ద్వారాగాని, యీ ఎన్నికలు జరగాలి."

అంటే తక్కిన సగంమందిని సంస్థానాధీశులు తమ తోచినట్లుగా నామినేటు చేస్తారు. వారు బ్రిటీషుసామ్రాజ్యం చెప్పినట్లుగా రాజ్యాంగసభలో ఆడుతూ... సంస్థాన ప్రజాభిప్రాయానికి, భారత స్వాతంత్ర్యాశయాలకు పూర్తిగా విరుద్ధంగా వని చేస్తారు.

ఇంక పైనచెప్పిన ఒడంబడికప్రకారం జరిగే ఎన్నికలు ఎలావుంటాయో చూడండి. సంస్థానాల శాసనసభలలో ప్రజలలో నూటికి 80 మందికి పైగా ఓటింగుహక్కు లేదు. ఉదాహరణకు మైసూరు సంస్థానంలోని ప్రజలలో నూటికి ఒక్కరికిమాత్రమే ఓటింగు హక్కువుంది. అందులోనూ నూటికి 4 గురు మాత్రమే ఎన్నికలలో పాల్గొన్నారు...

[illegible]

కొబ్బరినూనె కొరకు మహిళల రాయబారం

బెజవాడ, మార్చి 6

[illegible]

గుంటూరు హిందూ కాలేజి హైస్కూలు మూసివేత

గుంటూరు, మార్చి 6

గతనెల 26వ తేదీన గుంటూరు హిందూ కాలేజి హైస్కూలు ఉపాధ్యాయులు 36 మంది కమిటీవారు తమ న్యాయసమ్మతము లైన కరువుభత్యము వగైరా కోర్కెలను నిరాకరించినందున సత్యాగ్రహము సవలంబించిరి. కమిటీవారు ఆచరించుటకు బదులు శిక్షణచర్యల నవలంబించ నిశ్చయించిరి. సత్యాగ్రహులు కొందరిమందికి మాత్రమే జీతమిచ్చుటకు ఉత్తర్వులిచ్చిరి. సత్యాగ్రహులు సంఘముల కోర్కెల నాదరించకపోవుటయే కారణమని జవాబిచ్చిరి.

ప్రస్తుతం పరిస్థితులు తీవ్రరూపం దాల్చాయి. ఉపాధ్యాయులు, గుమాస్తాలు, బంట్రోతులు అందరూ కలిసి, పట్టుదలతో సమ్మెను సాగిస్తున్నారు. తత్ఫలితంగా మేనేజిమెంటువారు హైస్కూలును మూసివేశారు.

రైతుసంఘ కార్యక్రమంపై నిషేధం

మన్నార్గుడి, మార్చి 2

రైతుసంఘ కార్యక్రమంలో మీటింగులు, ఊరేగింపులు, ఉపన్యాసాలు, ప్రదర్శనాలు మొదలగునవి జరపరాదంటూ మన్నార్గుడి ప్రాంతంలోగల విశేషాజ్ఞలను మరి రెండు నెలలవరకు పొడిగిస్తూ సబ్‌డివిజనల్ మాజిస్ట్రేటు ఉత్తర్వు జారీచేశారు.

కేరళలో అరెస్టులు

తెల్లిచేరి, మార్చి 1

కురుంబరనాడ్ తాలూకాలో మోయపల్ అనే గ్రామంలో కొయిలాండి పోలీసులు సోదాలుజరిపి 144 సెక్షను ధిక్కరించారనే నేరానికి 7 గురు రైతుల్ని అరెస్టుచేశారు. (ఫిబ్రవరి 25)

కల్పత్తూర్ అనే గ్రామంలో అదే నేరానికి 9 గురు రైతుసేవకుల్ని అరెస్టుచేశారు.

144 సెక్షనును ధిక్కరించి కోధారి ఎస్టేట్‌లో అడుగుపెట్టి గడ్డి కోశారని వారిపై నేరారోపణ చేశారు.

గవర్నరుగారు ప్రకాశంగారి ముడుపు! అసెంబ్లీ రద్దుకు ప్రయత్నం జరుగుతోందా?

కాంగ్రెసు వర్గాలలో గుసగుసలు

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారి నాయకత్వంపైన మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీసభ్యులు విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించినందుకు...

ఐతే ప్రకాశంపంతులుగారు మాత్రం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల న్యాయంపైన సంపూర్ణ విశ్వాసంతో వున్నారు...

[illegible]

గుంటూరు మెట్టప్రాంతాల్లో ఆహార సంక్షోభం

4 వారాలనుండి రేషన్‌డిపోల్లో గింజలులేవు
గ్రామాల్లో దారుణమైన దొంగమార్కెట్టు

సత్తెనపల్లి, మార్చి 3

వడ్డవల్లి ఆహారకమిటీ ప్రెసిడెంటు గుంటూరు వెంకయ్య, కొమరపూడి ఆహారకమిటీ సభ్యుడు, తాలూకా రైతుసంఘ సహాయకార్యదర్శి, వావిలాల వీరభద్రరావు తాళ్ళూరు ఆహారకమిటీ అధ్యక్షుడు వాట్ల గురవరాజు, పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సభ్యుడు వి. వెంకట్రామయ్యగార్లు సత్తెనపల్లి తాలూకాలోని ఆహారపరిస్థితిని గూర్చి క్రింది ప్రకటన చేస్తున్నారు:

కొత్తపంట వచ్చినప్పటికీ సత్తెనపల్లి తాలూకాలో అప్పుడే ఆహారకొరత తీవ్రరూపం దాల్చింది. గత నాలుగువారముల నుండి తాలూకాలో రేషనుడిపోలకు మిశ్రమ ఆహారం సప్లయి కాలేదు. మిశ్రమఆహారం తినువారు నాల్గుబొమ్మల బియ్యంతో సమ్మలు పడుకుంటూ యమయాతనలు పడుతున్నారు. క్రిందటి రెండు వారములలో గ్రామాలకు అకాస్త బియ్యం సప్లయి కూడా నిలిచిపోయింది. పోయినవారం సత్తెనపల్లి పట్టణములో కూడా రేషనులు సరిగా యివ్వలేదు. ఈ పరిస్థితులలో సామాన్య ప్రజానీకం యమనానా బాధలు పడుతూ గెనుసుగడ్డలు తింటూ ప్రాణాలు నిలుపుకుంటున్నారు. దొంగమార్కెట్‌లో రూపాయకు 3 సోలల బియ్యం కొనలేక పేదలు అవస్థపడుతున్నారు.

స్థానికాధికార్లు యీ తీవ్ర పరిస్థితులను గుర్తించి వెంటనే తగు ఏర్పాట్లుచేయలేదు...

కొబ్బరినూనె కంటికయినా అగపడుటలేదు. కవగమూనెధర విపరీతంగా పెరిగింది. ప్రజలు నిత్యము వాడుకునే నూనెలు లేకపోవుటవలన బాలయిబ్బంది పడుచున్నారు. కనుక అధికారులు కోటావద్ధతి ప్రకారం కొన్ని డబ్బాలు కొబ్బరినూనె, కవగమూనె మంజూరుచేసి గ్రామకమిటీద్వారా పంపకం చేయించాలి.

గ్రామంలో కిరసనాయిలుడీలరు కమిటీని నిర్లక్ష్యముచేయుచూ తన యిష్టంవచ్చినరేటుప్రకారం కాయదు 0-4-0 చొప్పున అమ్ముచూ తనకు ఎంతకోటావచ్చినదీ తెలియపరచుటలేదు, గనుక ప్రభుత్వము వెంటనే డీలరుపై తగుచర్య తీసుకోవాలి.

గ్రామంలోని దాన్యపు నిల్వలెక్కలను తెలియపరచమని కమిటీ గ్రామకరణంగారిని అడిగినా నిరాకరించినారు... కరణం చర్య ప్రజల శ్రేయస్సుకు భంగకరంగా ఉన్నది గనుక ప్రభుత్వము విచారించాలి.

గడ్డివిత్తనాలు తింటున్నారు

తిమ్మాపురం, మార్చి 1

వినుకొండతాలూకా ప్రత్యేకంగా "గుండ్లకమ్మ"కు దక్షిణభాగం ...

[illegible]

పొందుగల రేషన్ షాపుకు ధాన్యం సప్లయి లేదు

పొందుగల, మార్చి 2

[illegible]

ఏజన్సీలో తిండికరువు

కూనవరం, ఫిబ్రవరి 25

[illegible]

నిర్బంధ ధాన్యసేకరణకై అధికారుల సన్నాహాలు

కంట్రోల్‌రేట్లకు ఇతర వస్తువులిమ్మని రైతులు
ధాన్యమివ్వకపోతే అరెస్ట్‌చేస్తామని అధికార్లు

విడదనోలు, మార్చి 1

కొవ్వూరు తాలూకా రైతుసంఘాధ్యక్షుడు చిన్నమనేని శ్రీరామచంద్రరావుగారిలా వ్రాస్తున్నారు.

రైతులు మా అవసరాలను తీర్చమంటే పైనున్న మీ మంత్రివర్గాన్ని అడగమంటున్నారు...

[illegible]

తెనాలిలో రిజర్వుపోలీసు

నిర్బంధ ధాన్యసేకరణకు

తెనాలి, ఫిబ్రవరి 28

తెనాలితాలూకా రైతుసంఘ కార్యదర్శి వి. ఆచార్యులుగారిలా వ్రాస్తున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన దాన్యంధరలు తాలూకా రైతాంగాన్ని కలవరపెట్టినాయి. బియ్యంధర యిప్పటికంటే పెంచకుండానే ధాన్యానికి బస్తా 1కి రు 11-4-0 యివ్వవచ్చని రైతు కోరుతున్నారు. ప్రభుత్వం రైతు అవసరాలను తీర్చి న్యాయమైనధర యిస్తే, ధాన్యం యివ్వటానికి రైతాంగం తయారుగా వుంది.

కాని ప్రభుత్వం రైతు అవసరాలను ... ధాన్యసేకరణ నిమిత్తం అప్పుడే ...

[illegible]

సత్యవాడ సుందర వర్ధమ్మగారి ఇంట్లో దొరబడి ధాన్యము లేదని వారి గుమస్తా చెప్పుచున్నా వినకుండా కొట్లు నాగువానం ఊడలాగి చూచారు. అందులో ధాన్యంలేదు.

ఈ గ్రామములో పేద కూలి అయిన వప్పుల వక్కయ్యగారి యింట్లోకూడ దొరబడినారు. అక్కడా ధాన్యంలేదు. పీరి నిరంకుశత్వాన్ని ప్రజలు అసహ్యించుకున్నారు.

ముందుగా అమ్మినవారు నష్టపడరని ప్రకటించాలి

ఊటుకూరు, ఫిబ్రవరి 25

[illegible]

స్థానికాధికారుల నిరంకుశచర్య

[illegible]

కార్మికుల కనీసకోర్కెల దినోత్సవం

మార్చి 18న సభలూ, ప్రదర్శనాలు జరపాలి

కార్మికులకు ఆంధ్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ పిలుపు

బెజవాడ, మార్చి 6

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఈ క్రిందివిధంగా ప్రకటన చేస్తూంది:

మార్చి 18వ తేదీన అఖిలభారత కార్మిక సంఘాలు దేశమంతటా "కనీస కోర్కెల ప్రదాళిక దినోత్సవం" జరపమని కలకత్తాలో జరిగిన అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నిర్ణయించింది. అన్నితెగల ప్రజానీకం, ముఖ్యంగా కార్మికవర్గం దేశం అన్ని...

[illegible]

— పరిశ్రమలవారీగా ఆంధ్ర ట్రేడు యూనియన్ కాంగ్రెస్ తయారుచేసిన కనీస కోర్కెల ప్రణాళికను గురించి చెప్పాలి.

— కార్మిక తగాదాలబిల్లును, ప్రజారక్షణ ఆర్డినెన్సునుఖండించి, వాటి ఉపసంహరణను కోరాలి.

— కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులపై దాడులను, దిటెన్షన్లను ఖండిస్తూ, అరెస్టుకాబడినవారినందరినీ, సమ్మెలసందర్భంలో కేసులు పెట్టి అరెస్టుచేసిన కార్మికులను వెంటనే విడుదల చేయమని కోరాలి.

— రైల్వేకార్మికుల హక్కులను ...

[illegible]

1942 వ సంవత్సర ఖైదీల నిరశనవ్రతం

ఒకనిపరిస్థితి ప్రమాదంగావుంది

కలకత్తా, మార్చి 4

హజారీబాగ్ జైలులో 6 గురు రాజకీయ ఖైదీలు ... నిరశనవ్రతం ...

[illegible]

మద్రాసు హాస్పిటలులో కాప్టెన్ కొరపాటి

నేత్ర చికిత్స పొందుతున్నారు

మద్రాస్, మార్చి 4

[illegible]

కృష్ణాజిల్లా యువజన మహాసభ

బెజవాడ, మార్చి 5

[illegible]

మహాసభ, ఊరేగింపు, సమిష్టి వ్యాయామము 19వ తేదీన జరుగుతాయి. మహాసభకు ప్రపంచ యువజనసమితి ప్రతినిధులు హాజరవుతున్నారు. సభకు 40 వేల ప్రజలకు పైగా సమీకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రాష్ట్రమంతటా లక్షమంది ఉపాధ్యాయులు సమ్మెకు నిర్ణయం

మద్రాసు, మార్చి 4

మద్రాసురాష్ట్ర ఎలిమెంటరీ ఉపాధ్యాయులు మార్చి రెండవతేదీని క్రిస్టియన్ కాలేజీ హైస్కూలు ఆవరణలో సమావేశమయ్యారు.

వివిధప్రాంతాలనుండి 3000 మంది హాజరయ్యారు. 300 మంది ఉపాధ్యాయినులు కూడా సభకు హాజరైనారు.

సభకు విద్యాశాఖామంత్రికి పార్లమెంటరీ కార్యదర్శి యల్. భక్తవత్సలం అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం తమ కనీసకోర్కెలను 1-4-47 వ తేదీలోగా నెరవేర్చనిచో రాష్ట్రంలోని 100000 మంది ఉపాధ్యాయులు సమ్మెచేయాలనే నిర్ణయం ప్రభుత్వానికి అంతిమ సందేశం ...

[illegible]

మన్నార్గుడి రైతునాయకుల ...

[illegible]

కోయంబత్తూరు మద్రాసుప్రధాని ...

[illegible]

బకింగ్‌హాం మిల్లు కార్మికుల సమ్మె

న్యాయవిరుద్ధమని ప్రభుత్వ ప్రకటన

[illegible]

దక్షిణాఫ్రికానాయకుల విజయం

ఇండియాకురావడానికి అనుమతి సాధించారు

దర్బాన్, మార్చి

ఈనెల 23వ తేదీన ఇండియాలో 'ఆసియాదేశాల మహాసభ' జరుగుతుంది. దక్షిణాఫ్రికా సత్యాగ్రహ నాయకులైన డాక్టరు దాదూ, డాక్టరు నాయకర్లను ఇండియా తాత్కాలిక ప్రభుత్వం ఆ సభకు ఆహ్వానించింది...

[illegible]

స్వతంత్ర ప్రజారాజ్య స్థాపనే పాలస్తీనాకు పరిష్కారమార్గం

కమ్యూనిస్టుమహాసభలో తీర్మానం

లండన్, మార్చి 6

[బ్రిటిష్ సామ్రాజ్యదేశాల కమ్యూనిస్టు మహాసభ చేసిన ప్రధాన తీర్మానంలోని భాగాలను మొన్న నిన్న పత్రికల్లో ప్రచురించాము. సామ్రాజ్యవాదులు వలసదేశాలకు నిజమైన స్వాతంత్ర్యాన్నివ్వడం లేదనీ. సామ్రాజ్యవాద కుట్రల్లో ఈనాడు అమెరికా ప్రధానపాత్ర నిర్వహిస్తున్నదనీ ఈ తీర్మానం స్పష్టంచేసింది. తీర్మానంలో అరబ్బుప్రజలను గురించీ, పాలస్తీనాను గురించిన భాగాలను దిగువ నిస్తున్నాం]

అరబ్బుల స్వాతంత్ర్యవాంఛపట్లసహకారం

"ఈజిప్టు, ఇరాక్, ట్రాన్సు జోర్డానులను బ్రిటిష్‌వారు ఖాళీచేయాలనీ. పాలస్తీనాకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలనీ అరబ్బు ప్రజలు సాగిస్తున్న ఆందోళనను ఈ మహాసభ పూర్తిగా బలపరుస్తుంది. 'విశాల సిరియా' ట్రాన్సుజోర్డాను తో కలపాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులూ, వారి తొత్తు అయిన ట్రాన్సుజోర్డాను రాజూ కలిసి చేస్తున్న కుట్రను ఖండించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అరబ్బు అభివృద్ధి నిరోధక వర్గాలతోకలిసి పడమటి ఆసియాలో సోవియటు వ్యతిరేక కూటమినీ. సంయుక్త మిలిటరీ కమిటీని ఏర్పరచడానికి పన్నుతున్న పన్నాగాలను ఖండించింది. ఈ పన్నాగాలు ప్రపంచశాంతికే కాకుండా, అరబ్బుప్రజల జీవికకే ప్రమాదకరము."

ఐక్య ప్రజాతంత్ర పాలస్తీనాకొరకు కృషిచేయాలి

పాలస్తీనాలో ప్రత్యేక యూదురాజ్యాన్ని స్థాపించాలని యూదునాయకులు సాగిస్తున్న ఆందోళన పాలస్తీనా స్వాతంత్ర్యానికి భంగకరమని ఈ తీర్మానం ఖండించింది.

"అరబ్బు నాయకత్వాల్లో కూడా ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇలాంటి భావాలే రెచ్చగొడుతున్నారు. యూదులు,అరబ్బుల మధ్య తగవులాటలను శాశ్వతం చేయాలనే ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారు.

"పాలస్తీనాలోని యూదులూ, అరబ్బులు ఈ విషయాన్ని గుర్తించాలి. ఇద్దరూ ఏకమై ఇతర స్వాతంత్ర్య కాముకులతో కలిసి సామ్రాజ్యవాదులను ప్రతిఘటించి ఐక్య, ప్రజాతంత్ర పాలస్తీనాకోసం కృషిచేయాలి. యూదుల సమస్యను యావత్తు ప్రపంచాన్ని దృష్టిలోపెట్టుకొని ఆలోచించాలి. ఆ సమస్య పరిష్కారానికి, స్వతంత్ర ప్రజాతంత్ర పాలస్తీనా కూడా తక్కిన దేశాలతోపాటు శక్తికొలది తోడ్పడగలదు' అని ఈ తీర్మానం స్పష్టం చేసింది.

పాలస్తీనాకు మిత్రరాజ్యసమితి పరిశీలక సంఘం

న్యూయార్కు, మార్చి 6

12 మంది సభ్యులతో పాలస్తీనాకు ఒక పరిశీలక సంఘాన్ని పంపడం గురించి మిత్రరాజ్యసమితి కార్యాలయంవారు ఆలోచిస్తున్నారు. ఈవిధంగా ఒక ప్రత్యేక పరిశీలక సంఘాన్ని పంపడం మంచిదని మిత్రరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీ అగ్రరాజ్య ప్రతినిధులకు గత రాత్రి ఒక సూచన చేశాడు. ఈ ప్రతినిధులు తమతమ ప్రభుత్వాల అభిప్రాయంకోసం ఎదురు చూస్తున్నారు.

యుగోస్లావియా అల్బేనియాల్లో కుట్ర

బ్రిటన్ పాత్ర

లండన్, మార్చి 8

యుగోస్లావియాలో మార్షల్ టిటో నాయకత్వంకిందా, అల్బేనియాలో అన్వర్‌హోడ్జా నాయకత్వంకిందా వున్న ప్రజాస్వామిక ప్రభుత్వాలను కూలదోయడానికి కుట్రలు జరిగాయని సోవియటు పత్రిక 'రెడ్‌స్టార్' ప్రకటించింది.

ఈ కుట్రలను బ్రిటిష్, టర్కీ, గ్రీసు ప్రభుత్వాలు ప్రోత్సహించాయని ఈ పత్రిక తెలిపింది.

క్రిందటి నెలలో యుగోస్లావియాలోని స్కాపర్జ్ నగరంలో 28 గురు కుట్రదారులపై విచారణ జరిగింది. ఆ నగరంలోని బ్రిటిష్ ప్రతినిధి బర్నమ్, టర్కీ ప్రతినిధి అమీన్ గెర్సెల్, గ్రీసు రాయబారి [illegible] ఈ కుట్రదారులకు [illegible], ఇతర సహాయం చేశారని బయటపడింది.

ఇండోచైనాలో ఫ్రెంచి హైకమీషనరు మార్పు

పారిస్, మార్చి 6

ఇండో-చైనాలో ఫ్రెంచి హైకమిషనర్‌గా వుండిన అడ్మిరల్ అర్జెన్లూ, ఆ పదవిలో నుంచి తొలగింపబడ్డాడు. ఫ్రెంచి కౌన్సిల్ (సైగానసభ) దేశీయ సహకార ఉపసంఘ సహాయ అధ్యక్షుడుగా వుండిన ఎమిలి ఎడ్వర్డు బోలార్టు కొత్త హైకమిషనరుగ నియమించబడ్డాడు. మంత్రివర్గసమావేశంలో ఇతని నియామకం ఏకగ్రీవంగా ఆమోదింపబడిందని మాజీ సైనికుల మంత్రి (రాడికల్ పార్టీ) పత్రికా విలేఖరులతో చెప్పాడు.

ఫ్రెంచి శాసనసభకు సంబంధించిన ప్రముఖుడు ఇండో-చైనాలో వుండడం అవసరమని గుర్తించి ఈ మార్పు జరిగిందనికూడ అతను చెప్పాడు.

ఫ్రెంచి స్వాతంత్ర్య పోరాటం రహస్యంగా సాగుతూన్న రోజుల్లో బోలార్టు ప్రత్యేక ప్రతినిధిగా ఫ్రాన్సులో పనిచేశాడు. ఆ రోజుల్లోనే అతను జర్మనులకు పట్టుబడి, బెల్సన్ ఖైదీ శిబిరం (నాజీల మృత్యు కర్మాగార కేంద్రం)లో నరక యాతనలను భరించాడు.

బ్రిటిష్ సేనను హెచ్చించి పాలించుతామని కన్సర్వేటివ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికే అధికారం యివ్వవచ్చు. అప్పుడేది మంచిదనుకుంటే అలా చేస్తాము.

"రాజ్యాంగ నిర్మాణ సభలో ఒక పెద్దవర్గం పాల్గొనకపోతే, సంయుక్తభారత ప్రభుత్వాన్ని ఇష్టంలేని రాష్ట్రాలపై రుద్దము అని బ్రిటిష్ ప్రభుత్వం డిశెంబరు 6 వ తేదీ ప్రకటించింది. దానికి కాంగ్రెస్ కూడ అంగీకరించిందని భావిస్తున్నాము ఆ సూత్రాన్ని మేము అమలు జరుపుతాము. రాజ్యాంగ సభలో ఎక్కువ రాష్ట్రాలు మాత్రమే ఒకరాజ్యాంగం తయారుచేస్తే, అప్పుడు ఆ సభలో పాల్గొనని ప్రాంతాలకు వేరుగా అధికారం అప్పగించాలి.

"ఏమైనప్పటికి ఇప్పటి పరిస్థితి సందిగ్ధంగా ఉండికాబట్టి, అప్పుడేంచేయదలచామో ఇప్పుడు జోస్యం చెప్పడం సాధ్యంకాదు. భారత పార్టీలే రాజీకి రాలేకపోతూ, బ్రిటన్ సందిగ్ధంగా ప్రకటించిందని నిందించడం సరికాదు."

మైనారిటీల రక్షణ

మైనారిటీల విషయంలో రాజ్యాంగసభ ఉపసంఘంలో అందరూ వున్నారు. గనక భయంలేదన్నాడు. ముస్లిములు మైనారిటీ అనడమే కష్టమన్నాడు. మైనారిటీలు తమ సోదరులమీదనే ఆధారపడాలన్నాడు.

బలవంతంగా బ్రిటిష్ పెత్తనం చేస్తూ భారతదేశంలో మైత్రి (అంటే పీడించడానికి అవకాశమేగ) కన్నా తర్వాతనే మైత్రి సులభమన్నాడు.

భారతీయులమీదనే తప్పుమోపుతున్నారు

"నేటిపరిస్థితిని నిష్పాక్షికంగా పరిశీలించే ప్రతివానికీ స్పష్టంగా కనిపించేదేమిటి? ఈ ఇబ్బందులన్నిటిని దాటగలిగేమార్గం ఒకే ఒకటుంది. ఆమార్గం భారతదేశంలోనిపార్టీలు ఏకంకావడం ఒక్కటే. ఈ సమస్య వారిదే కాబట్టి,పరిష్కరించుకోవలసింది కూడా వారే"

"వచ్చే 16 నెలలు బ్రిటిష్ ప్రభుత్వం పాలిస్తుంది. ఈలోగా భారతీయులు తమ నిర్ణయానికి రావాలి. భారత ప్రజల అదృష్టాన్ని - మంచికో చెడ్డకో - వారే నిర్ణయించుకోవాలి.

"నిజమైన రాజనీతి చతురత కనబరచడం వల్లనే అంతరంగిక తగాదాలు తీరగలవు. అంతఃకలహాలతో బలప్రయోగాలతో భారత పార్టీలు ఏమీ చేయలేవు.

"కాబట్టి ఈ గొప్ప ఆఖరు అవకాశం తీసుకొని తమ అంతఃసమస్యలను తీర్చుకొమ్మని భారతనాయకులకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంవత్సరంలోగా వారు పరస్పరం తగ్గివచ్చారు. మరికాస్త ప్రయత్నిస్తే వారు రాజీకావచ్చును. వారందరూ కేంద్రప్రభుత్వంలోను,రాజ్యాంగ సభలోను కలిసి పనిచేస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయి" అని క్రిప్సు ముగించాడు.

కన్సర్వేటివ్‌ల ప్రతిఘటన

మాజీ బెంగాలు గవర్నర్, సర్ జాన్ ఆండర్సన్ ప్రభుత్వ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ ఇలా ఉపన్యసించాడు:

"ఆదర్శంలో మనమందరమూ ఏకీభవిస్తున్నాము. నేను బ్రిటిష్ ప్రభుత్వంతో విభేదిస్తున్న అంశం ఏమంటే ఆఖరుతేదీ నిర్ణయించడం.

"ప్రభుత్వ వాదంలో అతి దారుణమైన దొకటుంది. 1948 తర్వాత మనకుగాని ఇతరులకుగాని సంతృప్తికరంగా పాలించలేమని, ఇండియాలో మన స్థితి అధ్వాన్నమైపోతున్నదని ప్రభుత్వ మంటున్నది.

విభజన ఎలా జరుగుతుంది ?

"మీరు ఒకే ప్రభుత్వానికి అధికారం అప్పగించడ మయితే సులభమే. కాని ఎన్ని ప్రభుత్వాలకో అధికారం అప్పగించవలసి వస్తుందనికూడ క్రిప్సు స్పష్టపరచాడు. ఇది ప్రపంచంలో ఎక్కడా జరగని సంగతికాదు. కడకు ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడతాయోకూడ మనకు తెలీదు. మంత్రులూ చెప్పలేరు. కోర్టులు, [illegible], రైల్వే ఇవన్నీ ఎలా పంచుతారు?

"ఒక ప్రభుత్వంకాక దేశాన్ని విభజిస్తే రక్షణ ఎలాగు? బయటి దండయాత్రలనుండి రక్షణ ఎలా కల్పిస్తారు? ఇవన్నీ చేయకుండా అధికారం అప్పగిస్తామంటే అర్థమేమిటి? అస్సాం, పడమటి బెంగాలు, కలకత్తాల సమస్య ఏంచేస్తారు. ఈ సమస్య నేడు చాల ప్రాధాన్యత వహించింది.

బేరంచేసేఅవకాశం విడవరాదట

"తేదీని నిర్ణయించడంవల్ల మనకు బేరమాడే అవకాశం జారిపోతుంది" ఆ అవకాశమున్నప్పుడేగాని మన వాగ్దానాలు పూర్తిచేసుకోలేమని ఏదోసాకు చెప్పాడు. మూడు షరతుల మీదే అధికారమిస్తామని బ్రిటన్ చెప్పింది: (1) భారత పార్టీలు ఏకంకావాలి, (2) మన వాగ్దానాలు చెల్లించే అవకాశముండాలి. (3) సంస్థానాధిపతులకు దక్కవలసిన స్థానం ఏర్పడాలి."

మైనారిటీలపేర దొంగకబుర్లు

తర్వాత ఆండర్సన్ మైనారిటీల గతేమిటని వాదించాడు. మైనారిటీలకు కావలసింది సంఘ సంస్కారంకాదని, కేవలం అసెంబ్లీలలో, ఉద్యోగాలలో ఎక్కువస్థానాలేకారణం అన్నాడు. ఇలా పోటీలు పెట్టడంలో కన్సర్వేటివ్‌ల చాతుర్యం లోకవిదితం.

కొండజాతులకు భూమికావాలని అందుకు చట్టం ద్వారా అవకాశముండాలన్నాడు.

తర్వాత ఆండర్సన్ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఇంతవరకు భక్తిశ్రద్ధలతో సేవించిన ఉద్యోగుల గతేమిటని వారికి తామే రక్షకులైనట్టుగా మాట్లాడాడు. ఇలాంటప్పుడు తేదీని నిర్ణయించడం కేవలం తలకు మించిన పందెం ఒడ్డి జూదమాడడమే నన్నాడు.

"అసలు భారతచట్టం అతిక్రమించి ప్రభుత్వం పనిచేసింది. ఇండియాలో కొన్నాళ్ళు పనిచేసి, తర్వాత ఇతర ఉద్యోగాలకు పనికి వచ్చేటట్టు ఒక ప్రత్యేక సర్వీసును ఎందుకు స్థాపించకూడదు? పోలీసులకు బదులుగా కూడ మిలిటరీనుండి జాగ్రత్తగా ఏరిన కొందరికి అప్పగించవచ్చు. ఇవేవీ ప్రభుత్వం చేయలేదు.

"ఏదైనా చిక్కులేర్పడితే సమర్థంగా పరిస్థితిని అదుపులో ఉంచగలస్థితిలో బ్రిటిష్ సేనను ఉంచాలి. ఈ విషయం ప్రభుత్వం చాల అజాగ్రత్తగా పని చేసింది"

ఈ సమయంలో అలెగ్జాండర్ (రక్షణ శాఖామంత్రి) అడ్డు వచ్చి యిలా అన్నాడు. "అంటే యింకా అయిదో పదో పదిహేనో ఏండ్లు బ్రిటిష్‌పాలన కొనసాగాలంటారా? బ్రిటిష్ సేనను ఇండియాలో ఇంకా ఎక్కువ చేయాలనడంలో మీ భావమేమిటి?"

ఆండర్సన్: "అదేమీ నే ననడంలేదు మన వాగ్దానాలకు అనుగుణంగా ఎప్పటివరకు అవసరమయితే అంతవరకు ఇండియాలో ఉండాలి."

తర్వాత ప్రభుత్వ తీర్మానానికి ఆండర్సన్ ఒక సవరణ ప్రతిపాదించాడు. తేదీ నిర్ణయం సరికాదు.

ఇంకా చర్చ సాగుతున్నది. రేపు చర్చిల్ ఉపన్యసిస్తారు.

మద్రాసు అసెంబ్లీ చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాక్షేమానికి భంగకరం అని తోచే విషయాలను తప్ప మిగిలిన కారణాలన్నీ డిటెన్యూలకు తెలపబడతాయని ప్రధాని చెప్పారు.

సవరణ వీగి పోయింది.

సలహా సంఘానికిబదులు న్యాయాధిపతుల సంఘాన్ని నియమించాలని బేగ్ అదే నిబంధనకు మరొక సవరణతెచ్చారు. పోకర్‌గారు సమర్థించారు. మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఇబ్రహీంగార్లు కూడా దానిని బలపరుస్తూ మాట్లాడారు

ఇది ప్రత్యేక పరిస్థితుల ప్రాబల్యం వలన చేస్తున్న బిల్లుఅనీ, లేకుంటే బిల్లు న్యాయాధిపతుల విచారణ అవసరంలేకుండా కోర్టులద్వారానే వ్యవహరించివుండేవారమనీ ప్రధాని సమాధానం ఇచ్చారు.

సవరణ వోటుకుపెట్టగా వోడిపోయింది.

సలహా సంఘం ఎన్నుకోబడాలి

ఈ సలహాసంఘం అనధికార సంఘంగా వుండాలనీ, జిల్లా కొక్కొక్క సంఘం ప్రజలచే ఎన్నుకోబడాలనీ కామ్రేడ్ పిల్లలమర్రి ఈ నిబంధనకు మరొక సవరణ తెచ్చారు.

స్పీకరు: మీ సవరణను ఎవరు బలపరుస్తున్నారు.

పిల్లలమర్రి: బలపరచమని సభ్యుల్ని కోరాను.

కాని బలపరచేవారులేక సవరణ తోసి వేయబడింది.

మూడవ నిబంధన (6)కు మరల కామ్రేడ్ పిల్లలమర్రి ఈ దిగువ ఈ దిగువ వాక్యంచేర్చాలని సవరణ తెచ్చారు:

"సలహాసంఘంయొక్క సూచనలను మన్నించి, అమలు జరపాలి. భిన్నాభిప్రాయాలు ప్రకటించ బడినపుడు నిందితులు ప్రభుత్వానికి అప్పీలు చేసుకొనేహక్కు వుండాలి."

ఈ సవరణను మహమ్మద్ ఇస్మాయిల్ బలపరిచారు. వోటుకుపెట్టగా వీగిపోయింది.

నాలగవ నిబంధనలో వున్నట్లు డిటెన్యూనుగాని, ఇతర నిర్బంధాలుగాని 6 నెలల పరిమితిలో వుండకూడదనీ, రెండునెలలకు మించి ఏవ్యక్తినీ డిటైన్‌చేయడం, నిర్బంధించడం వుండకూడదనీ కోరుతూ కామ్రేడ్ పిల్లలమర్రి మరొకసవరణ తెచ్చారు.

కాని బలపరచేవారు లేరని త్రోసివేయబడింది

సమిష్టి జరిమానాలు వద్దు

ప్రజా ప్రభుత్వం సమిష్టి జరిమానాలు విధించడం అర్థంకాదని చెప్పుతూ, సమిష్టి జరిమానాలు విధించడానికై ప్రభుత్వానికి అధికారం ఇచ్చే 6 వ క్లాజును పూర్తిగా తీసివెయ్యాలని మహబూబ్ అలీబేగ్ సవరణ ప్రతిపాదించారు.

"ఇంతవరకు చేయబడినచట్టాలలో ఇంత దురంతకము, అనాగరికమునైన నిబంధన మరొకటి లేదం"టూ పోకర్ సవరణను బలపరచారు.

"దీనిలో ఫాసిస్టు వాసనలు కొట్టుకొస్తు వున్నాయి" అని మహమ్మద్ ఇబ్రహీం నిబంధనను వ్యతిరేకించారు.

"సమిష్టి జుల్మానాలు అధికారుల తలతిక్కదనంమీద ఆధారపడివుంటాయి. కనక ఈ నిబంధన తొలగించాలి" అని రజాఖాన్ చెప్పారు.

కొందరు వ్యక్తులు తీసుకువచ్చి పెడుతూన్న అసాధారణ పరిస్థితులనుండి కాపాడుకొనడానికే ఈ బిల్లు, దీనిలో క్లాజులు ఉద్దేశించబడినాయనీ. సమిష్టి జరిమానాలద్వారా ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడేటట్లు చేయడానికే వుద్దేశించామనీ ప్రధాని సవరణను వ్యతిరేకించారు.

సవరణ వోడిపోయింది.

సమిష్టి జరిమానాంతో బాధించబడినవారు సలహా సంఘానికి అప్పీలు చేసుకొనే అధికారం కోరుతూ కామ్రేడ్ పిల్లలమర్రి మరొక సవరణను తెచ్చారు.

ఈ సవరణను బలపరిచేవారు లేరని త్రోసివేశారు.

పౌరహక్కులు రక్షించబడాలి

మీటింగులు, ఊరేగింపులు, ప్రదర్శనలు మొదలగువానిని నిషేధించే అధికారం ఇచ్చే బిల్లులోని 8 వ క్లాజును పూర్తిగా తొలగించాలని కామ్రేడ్ పిల్లలమర్రి ప్రతిపాదించారు.

కాని, బలపరచేవారు లేనందున దానినికూడా త్రోసివేశారు.

ఆరవ నిబంధన ఒకటవ సెక్షనుకు మరల పిల్లలమర్రి సవరణను పెట్టారు. సలహా సంఘం అంటూ ప్రభుత్వం నియమించడానికి అంగీకరించినప్పుడు అన్యాయం జరిగినవారు దానికి అప్పీలు చేసుకొనే హక్కుకూడా ఇవ్వడం ప్రజాతంత్ర పద్ధతియని చెబుతూ సలహా సంఘానికి తమకు జరిగిన అన్యాయాన్ని గురించి అప్పీలు చేసుకొనే హక్కు వుండాలని ఆయన సవరణ పెట్టారు.

కాని. దీనినికూడ బలపరచేవారు లేకపోవడంచేత, అది త్రోసివేశారు.

8 వ సెక్షను ధిక్కరించినవారికి సంవత్సరంవరకు శిక్ష విధించవచ్చుననే భాగాన్ని సవరించి శిక్ష 6 నెలలు మించకూడదనే సవరణను కామ్రేడ్ పిల్లలమర్రి తెచ్చారు.

కాని, అదికూడ బలపరచేవారు లేరని త్రోసివేయబడింది.

శిక్షణ శిబిరాలు, డ్రిల్లు మొదలగువానిని నిషేధించే 7 వ నిబంధనను రద్దుచేయాలనే కామ్రేడ్ పిల్లలమర్రి సవరణను ఎవరూ బలపరచలేదు.

అదికూడా త్రోసివేయబడింది.

యూరపియన్ సవరణకు ప్రధాని అంగీకారం

ఎవరో వ్యక్తియో,వ్యక్తులో తమ్మకొరడా ఝళిపించెదిరిస్తేసమ్మెలోకిరాలేకపోయామనికారణం చెప్పి కార్మికుడు సమ్మెగబెట్టడాన్ని నిషేధించే ఏనిమిదవనిబంధనకు యూరపియన్ సభ్యుడు టౌన్ అత్యవసర సర్వీసులలోని పనివారిని యజమాని పంపివేసే అధికారం వుంది అనే సవరణను తెచ్చారు. దానిని ప్రధాని అంగీకరించారు.

ఈ నిబంధనక్రింద శిక్షించబడుతూన్న వానికి సలహాసంఘం ముందు అప్పీలు చేసుకొనే అధికారం ఇవ్వాలని కామ్రేడ్ పిల్లలమర్రి సవరణను తెచ్చారు.

బలపరచేవారులేరనిసవరణత్రోసివేశారు.

అసెంబ్లీలో ఈ వేళ బిల్లు ప్యాసయింది.

(మిగిలిన చర్చవివరాలు రేపు ప్రకటిస్తాం.)

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE